# 3

# పాత నిబంధనలో స్త్రీలు

సృష్టింపబడిన నాటనుండి సంఘ ఆరంభ దినాలవరకు దేవుని ఏర్పాటులో స్త్రీ యొక్క పాత్రను లేఖనాలు నిర్వచిస్తూ ఉదహరించుతూ ఉన్నాయి. తమ గృహములలో, సమాజాల్లో, దేశాల్లో మంచికి గాని, చెడ్డకు గాని స్త్రీలు చేసి చూపించిన మహత్తరమైన ప్రభావాన్ని దేవుని వాక్యం చూపుతూ ఉదాహరణలనిస్తుంది.

## ఏదెను తోటలో స్త్రీ

తన సృష్టికొరకు దేవుడు ఉద్దేశించిన నాయకత్వపు పాత్రలను తోటలో వారు పాపము చేసినప్పుడు ఆదాము హవ్వల పతనం చుట్టు జరిగిన సంభవాల అనుక్రమము ఎరుక చేస్తుంది.

**సాతానువలన శోధన**

దేవుడు నరునితో నేరుగా యిలా పలికాడు, "... 'ఈ తోటలోనున్న ప్రతి వృక్ష ఫలములను నీవు నిరభ్యంతరముగా తినవచ్చును; అయితే మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలములను తినకూడదు; నీవు వాటిని తిను దినమున నిశ్చయముగా చచ్చెదవని నరునికాజ్ఞాపించెను' " (ఆదికాండము 2:16, 17). తరువాత కాలంలో ఈ నిర్బంధమును గూర్చి దేవుడు నేరుగా హవ్వతో మాట్లాడాడో, లేక – ఎక్కువగా జరిగే అవకాశం – దేవుడు హవ్వను అతనియొద్దకు తెచ్చినప్పుడు ఆదామే ఆ సందేశాన్ని ఆమెకు తెలిపాడో. మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలములు తినకూడదనే సమాచారాన్ని ఆమె సర్పంతో చెప్పింది, "... 'ఈ తోట చెట్ల ఫలములను మేము తినవచ్చును; అయితే తోట మధ్యనున్న చెట్టు ఫలములనుగూర్చి దేవుడు – మీరు చావకుండునట్లు వాటిని తినకూడదనియు, వాటిని ముట్టకూడదనియు చెప్పెనని సర్పముతో అనెను' " (ఆదికాండము 3:2, 3).

ఆదికాండములో దేవుడు మనకు అనుగ్రహించిన సమాచారమునుండి తాను పాపము చేయునట్లు శోధింపబడిన ఫలమునందు హవ్వ ఏమి చూచిందో మనం నేర్చుకోవచ్చు. (1) అది "ఆహారమునకు మంచిదియు," (2) అది "కన్నులకు అందమైనదియు," (3) అది "వివేకమిచ్చు రమ్యమైనదియు" (ఆదికాండము 3:6). "మంచి చెడ్డలను ఎరిగినవారై దేవునివలె" ఉంటారన్న విషయాన్ని సర్పము ఆమెకు తెలిపింది (ఆదికాండము 3:5బి). వారు తిన్న తరువాత, "ఇదిగో మంచి చెడ్డలను ఎరుగునట్లు, ఆదాము మనలో ఒకనివంటివాడాయెను" అని దేవుడు అన్నాడు (ఆదికాండము 3:22ఎ). మూల వాక్యానికి సంబంధించినంతమట్టుకు, ఒకే ఒక తీర్మానానికి రాగలం: ఆ పండ్లు తినక ముందు, వారు మంచి చెడ్డల తెలివిలేకయున్నారు. దీనికి అర్థం – నీతికి సంబంధించి వారు

నిష్కళంకులుగా ఉండి, ఆలాటి విషయాల్లో శోధింపబడకున్నారు. వారు తిన్న తరువాత, యిక ఏ మాత్రము మంచి చెడ్డలు తెలియనివారు కారు. అమాయకమైన మానసిక అవస్థను వారు అతిక్రమించారు. దేవుని జ్ఞాన, నీతి పరిధిలో వారు ప్రవేశించారు.

మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలములను తినుటవలన ఆదాము హవ్వలు తమ స్వభావాన్ని చెడగొట్టుకున్నారనే తీర్మానం పని చేయదు. వారు కేవలం చెడ్డను గూర్చిన తెలివిని మాత్రమే కాదు, మంచిని గూర్చిన తెలివిని కూడ పొందారు. చెడ్డను గూర్చిన తెలివి వారిని చెడ్డవారిని చేసినట్టయితే, మంచిని గూర్చిన తెలివి వారిని మంచిగా ఎందుకు చేయదు? తినవద్దన్న వృక్ష ఫలం తినడంవలన వారి స్వభావం చెడిపోలేదు; అయితే, దేవుడు కలిగియున్న నీతి సంబంధమైన గోచరత్వాన్ని అవిధేయతా కార్యము వారికి చూపింది. వారు తినక ముందు, వారికి మంచి చెడ్డల తెలివి లేదు, చిన్న పిల్లలవలె, చిన్న పిల్లల యొక్క నిర్దోషత్వాన్ని వారు కలిగియున్నారు (ద్వితీయోపదేశ కాండము 1:39; యెషయా 7:16). తనకున్న మంచి చెడ్డల తెలివిని దేవుడు సరిగా ఉపయోగించగలడు. కాని దేవునిలాగు మానవుడు ఆ తెలివి తేటలను సరిగా ఉపయోగించ లేడు. గనుకనే మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలాన్ని ఆదాము హవ్వలు తినవద్దని దేవుడు కోరినట్టున్నాడు. మంచిని కోరుకొని చెడ్డను నిరాకరించడం వారికి కష్టమని ఆయన ఎరిగియున్నాడు. ఆ వృక్ష ఫలాన్ని తినకుండ వారిని నిరాశపరచాలని ఆయన కోరినట్టున్నాడు అందుకే తీవ్రమైన శిక్షావిధిని దేవుడు దానితో జత చేశాడు. ఆ వృక్ష ఫలము ఆయన నైతిక ఆత్మసంబంధమైన న్యాయ చట్టానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేయుటకు దారితీస్తుంది.

## దేవునిచే శిక్ష

ఆదికాండము 3:9, 11 ప్రకారం, తన చిత్తాన్ని అతిక్రమించినందుకు దేవుడు మాట్లాడి మొదటిగా ఆదామును ప్రశ్నించాడు. హవ్వ యొక్క భర్తగా ఆదాము ముందుగానే నాయకత్వపు పాత్ర కలిగియున్నట్టు అది సూచిస్తుంది. అందును బట్టి, అతడు ఎక్కువైన బాధ్యత కలిగి ఎక్కువ జవాబుదారియై ఉన్నాడు. “ఇట్లుండగా ఒక మనుష్యుని ద్వారా పాపమును పాపము ద్వారా మరణమును లోకములో ఏలాగు ప్రవేశించెనో, ఆలాగుననే మనుష్యులందరు పాపము చేసినందున మరణము అందరికిని సంప్రాప్తమాయెను” (రోమా 5:12); “ఆదామునందు అందరు ఏలాగు మృతి పొందు చున్నారో, ఆలాగుననే క్రీస్తునందు అందరు బ్రదికింపబడుదురు” అని మనం చదువుతాం (1 కొరింథీయులకు 15:22). ఎందుకంటే, 1 తిమోతి 2:14 యిలా అంటుంది, “ఆదాము మోసపరచబడలేదుగాని స్త్రీ మోసపరచబడి అపరాధములో పడెను.”

అతిక్రమమునకు తరువాత కల్పింపబడిన పరిస్థితులు మునుపులేని శిక్షలను విధించాయి. (1) అతిక్రమమునకు ముందు సర్పము కడుపుతో పాకలేదు; అటు తరువాత జంతువులన్నింటికంటె హీనంగా కడుపుతో పాకేటట్టు బతికినంత కాలం మన్ను తినేటట్టు శపించబడింది. (2) స్త్రీలకు ప్రసవ వేదన అధికం అయింది. పురుషుడు ఆమెను శాసించాడు. దీనికి ముందు బిడ్డ ప్రసవం ఇంత కష్టంగా ఉండేది కాదేమో. ఒకవేళ

పురుషుడు ఇంతకు మునుపే స్త్రీ మీద అధికారం చెలాయిస్తే ఇది అతిక్రమమునకు తరువాత దేవుడు ఇచ్చిన శిక్ష కాదు. (3) భూమి పురుషునికి శిక్షగా విధింపబడింది (ఆదికాండము 3:17–19). పైగా అతడు ఏ మట్టిలోనుంచి వచ్చాడో తిరిగి అందులోకే వెళ్తాడు. అతిక్రమమునకు ముందు లేనివాటిని దేవుడు శిక్షగా యిచ్చినట్టున్నాడు.

ఆదినుండి పురుషునికి నాయకత్వపు పాత్రను దేవుడు ఉద్దేశించినట్టుంది. అయితే మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలాన్ని ఆదాము హవ్వలు తినేవరకు ఆ నాయకత్వపు పాత్రను ప్రకటింపలేదు (ఆదికాండము 3:16). "ఏలుట" అనేది హెబ్రీలో *mashal,* దీన్ని "ఏలుబడి" అని (ఆదికాండము 37:8; ద్వితీయోపదేశకాండము 15:6) లేదా "అధికారము" అని తర్జుమా చేయవచ్చు (నిర్గమకాండము 21:8). ప్రపంచ చరిత్ర అంతటిలో, పురుషులు నాయకత్వపు పాత్రను వహించుతుంటారు. అనేక నాగరికతలలో మానవాళికి సంబంధించిన అక్కరలలో స్త్రీలకంటె పురుషులు ఎక్కువగా అధికారం చేస్తున్నట్టుంది.

ఆదాము హవ్వలపై యితర శిక్షలు విధించిన వాస్తవం నేటికిని నిలిచినదై పురుషుడు ఆమెపై ఏలికయైయుండుట శాశ్వతమైన దండనగా ఉంది. ఈ దండన నిర్బంధం కానట్టయితే, అది మినహాయింపైయుంటుంది. దేవుడు దాన్ని తొలిగించనట్టయితే, అది నిలిచియుంటుంది. భార్య భర్తల బాంధవ్యంలోను యితర బాంధవ్యాల్లోను పురుషుడు అధికార పాత్రను తీసుకోడాన్ని దేవుడు యింకా యిష్టపడుతాడా?

ఈ విషయంలో దేవుని ఉద్దేశం గ్రహించడం ముఖ్యం, ఎందుకంటె ఏదెను తోటలోని సంభవాన్ని ఆధారం చేసికొని క్రొత్త నిబంధన ఉపదేశిస్తుంది. ఆదాము, హవ్వల పాపముకొరకైన శిక్షను అపార్థం చేసికొనడం బైబిల్లోని యితర లేఖన భాగాలను అపార్థం చేసికొనడానికి దారి తీయవచ్చు. అన్ని విషయములలో దేవుని చిత్తాన్ని గ్రహించడానికి వెదకాలి కాని, పరపక్ష ద్వేష బుద్ధితో మన తీర్మానాలను బోధించ గురి కలిగి ఉండరాదు.

ఒక ఉపదేశాన్ని మనం అర్థం చేసికొనడానికి గాను, ఆచరణలో అది ఎలా వర్తిస్తుందో కొన్నిసార్లు చూడవలసిన అవసరముంది. ఆదాము, హవ్వలు ఏదెను తోటలో పాపం చేసిన తరువాత నడిపించే పాత్రను ఎవరు తీసికొన్నారు? సమాజంలోను, గృహంలోను, భక్తి విషయాల్లోను దేవుడు ఎవరిని నాయకులుగా గుర్తించాడు? ధర్మశాస్త్రమందు తెలుపబడినట్టు, మోషేకు ధర్మశాస్త్రం యివ్వక ముందును, ఇశ్రాయేలీయులు వాగ్దాన భూమిని ప్రవేశించేవరకు స్త్రీల యొక్క పాత్ర ఏమైయుంది?

## ధర్మశాస్త్రం యివ్వబడక ముందు స్త్రీలు

ధర్మశాస్త్రానికి ముందు జీవించిన స్త్రీలను బైబిలు చిన్న చూపు చూడలేదు, వంశావళుల జాబితాలు పురుషుల మీద ఆధారం చేసికొని వ్రాయబడినందున అది స్త్రీలకు అవమానమని కొందరు తలంచవచ్చు. కుమారులు ప్రస్తావించబడ్డారు; కాని భార్యలు, కుమార్తెలు, ఉదహరింపబడినట్టయినా (ఆదికాండము 5:1–32; 10:1–32; 11:10–28), అబ్రాము, నాహోరు భార్యలు వచ్చేవరకు (ఆదికాండము 11:29)

వంశావళులలో పేరుతో ప్రస్తావించలేదు.

అబ్రాహాము యొక్క విధేయతను బట్టి, దేవుడు అతనితో ఒక నిబంధన చేశాడు (ఆదికాండము 22:16-18). కుటుంబంలో శారా యొక్క నాయకత్వాన్ని బట్టి కాక, ఈ నిబంధన అబ్రాహాము యొక్క నాయకత్వాన్ని బట్టి అతని సంతతికి విస్తరింపజేయబడింది (ఆదికాండము 18:19). తన కుమారుల దుష్ట ప్రవర్తనకు ఏలీ భార్యను గాక, ఏలీనే బాధ్యునిగా ఎంచాడు (1 సమూయేలు 2:27-36; 3:13). ఈ కాలపు పురుషులకు ఎక్కువ బాధ్యతలు అప్పగించబడ్డాయి. అయితే ఎక్కువ కఠినంగా తీర్పు తీర్చబడ్డారు మరియు ఎక్కువ కఠినంగా శిక్షింపబడ్డారు.

శారాతో తనకున్న బాంధవ్యంలో అబ్రాహాము నాయకుడైయుండాలి. దేవుడు అతనికి ప్రత్యక్షమై తన దేశాన్ని విడిచి వెళ్లమని ఆయన అతనికి ఆనతినిచ్చాడు (ఆదికాండము 12:1-3). దేవుడు అబ్రాహాముతో చేసిన నిబంధన సున్నతితో ముద్రించబడుతుంది. ఆ గురుతు కేవలం పురుషులకు మాత్రమే వర్తిస్తుంది (ఆదికాండము 17). దేవుడు మరొక నిబంధనను అబ్రాహాముతో చేసి, పురుష సంతతియైన ఇస్సాకుకు, యాకోబుకు ఆయన దాన్ని తిరిగి చేశారు: వారిని దీవించి వారిని గొప్ప చేశాడు, గొప్ప జనముగా చేస్తానని వాగ్దానం చేశాడు, వారిద్వారా సమస్త జనములను ఆశీర్వదించుతానని, కనాను దేశం యిస్తానని కూడ చెప్పాడు (ఆదికాండము 12:1-3; 17:8; 22:18; 26:3-5; 28:13, 14).

కరవు కాలంలో ఇశ్రాయేలు ప్రజలను భద్రపరచడానికి యోసేపును వాడుకున్నాడు (ఆదికాండము 50:20). శారా, రిబ్కా, లేయా, రాహేలు వంటి స్త్రీలు పితరుల యుగంలో ముఖ్యమైనవారు; కాని కుటుంబ ప్రతినిధులుగా పురుషులతోనే దేవుడు వ్యవహరించాడు, స్త్రీలతో కాదు. పండ్రెండు గోత్రములు యాకోబు కుమారుల మీద ఆధారపడ్డాయి, కాని దీనా అను తన కుమార్తె, ఆమె సంతతిమీద ఆధారం చేయబడలేదు. రాజదండము తన గోత్రంలో నిలిచియుండునని యూదాకు, పురుషునికి, వాగ్దానం చేయబడింది (ఆదికాండము 49:10).

ఐగుప్తు దాస్యంనుండి ఇశ్రాయేలీయులను నడిపించడానికి దేవుడు మోషే, అహరోనులను ఏర్పరచుకొన్నాడు (నిర్గమకాండము 7:1, 2), అరణ్యంలో గుండా ఇశ్రాయేలీయులను నడిపించినవారు కూడ వారే. ఆయన మోషే ద్వారా ధర్మశాస్త్రాన్ని అనుగ్రహించాడు (యోహాను 1:17). మిర్యాము, ఫరో కుమార్తె, మోషే భార్యయైన షిప్పోరావంటివారు ప్రముఖమైన పాత్రలను పోషించినవారే. అయినా, మోషే, అహరోను, యెహోషువలకు యిచ్చినట్టు నాయకత్వపు స్థానాలను ఆయన వారికివ్వలేదు (నిర్గమకాండము 17:9), మరియు కాలేబు (సంఖ్యాకాండము 14:24), డెబ్బదిమంది పెద్దలు (నిర్గమకాండము 24:1; సంఖ్యాకాండము 11:16, 25), యింకా తక్కినవారు కూడ పురుషులే. ప్రవచించిన ఎల్దాదు, మేదాదు అనేవారు పురుషులే (సంఖ్యాకాండము 11:26). పురుషులకు యివ్వబడిన బయల్పాటుతో బైబిలు రచనలు చేయబడ్డాయి. స్త్రీల ద్వారా చేయబడిన రెండు ప్రవచనాలు మాత్రమే వ్రాయబడ్డాయి, మిర్యాము, హుల్దా అనేవారివి. ఆ ప్రవచనాలు అల్పమైనవి.

మిర్యాము ప్రవక్త్రి అని పిలువబడినా (నిర్గమకాండము 15:20ఎ), ఎర్రసముద్రం దాటిన తరువాత ఆనందించడంలో స్త్రీలను ఆమె నడిపిస్తుండగా, రికార్డు చేయబడిన తన ప్రతిపాదన స్త్రీలకు ఉద్దేశింపబడిందే (నిర్గమకాండము 15:20బి, 21). ఆమె వారిని నడిపించినట్టు ఏ రికార్డు లేదు. తన యొద్దకు వచ్చిన పురుషులకు ఒంటరిగా హుల్దా ప్రవచించింది (2 రాజులు 22:14–20). ఈ కాలమంతటిలో, దేవుడు ఇశ్రాయేలీయులలో పురుషులకే నాయకత్వపు పాత్రను నియమించాడు.

## ధర్మశాస్త్రం క్రింద స్త్రీలు

మోషే ధర్మశాస్త్రము క్రింద పరిపాలన నియామక పాత్రలకు పురుషులు కావలసినట్టు మనం చూస్తున్నాం.

### న్యాయాధిపతుల కాలంలో

న్యాయాధిపతుల కాలంలో, దెబొరా తప్ప, జాతీయ నాయకులందరు పురుషులే, ఆమె ప్రవక్త్రి మరియు స్త్రీ నాయకత్వానికి ఆమె ఉదాహరణయై ఉంది. ఆమె ఇశ్రాయేలీయులకు న్యాయాధిపతిగా ఉన్నట్టును, ప్రవక్త్రియైయున్నట్టును బైబిలు ఏ సందేహాన్ని మిగల్చలేదు (న్యాయాధిపతులు 4:4, 5). ఏదియెలాగున్నా, భక్తి సంబంధమైన కార్య కలాపాల్లో ప్రభువు సమాజాన్ని ఆమె నడిపించలేదని మనం తీర్మానించగలం. ఈ బాధ్యతను లేవీ గోత్ర పురుషులకు మాత్రమే ధర్మశాస్త్రం అప్పగించింది (సంఖ్యా కాండము 1:50; 3:9, 10).

దెబొరాను బట్టి లేచిన ప్రశ్నలకు బైబిల్లో జవాబులు లేవు. ప్రజలు ఆమెను ఈ పనికి నియమించారా? దేవుని సంపూర్ణ దీవెనలతో న్యాయాధిపతులు నియమింపబడ్డారా లేక ఇశ్రాయేలు రాజులను అనుమతించినట్టు దేవుడు న్యాయాధిపతులను అంగీకరించాడా (హోషేయ 13:11)? పురుషులు తమ బాధ్యతను వహించనందున, దెబొరా ఈ పాత్రను వహించిందా? తరువాత ఆ దేశ చరిత్రలో ఏర్పడినట్టు ఇశ్రాయేలు దిగజారిన స్థితిని బట్టి దేవుడు దెబొరాను న్యాయాధిపతిగా నియమించాడా? ఇశ్రాయేలును గూర్చి దేవుడు యిలా అన్నాడు: “నా ప్రజల విషయమై నేనేమందును? బాలురు వారిని బాధపెట్టుచున్నారు స్త్రీలు వారిని ఏలుచున్నారు?” (యెషయా 3:12).

ఏ సందర్భంలో దెబొరా తన ప్రవచనాలను చేసిందో బయలుపరచబడలేదు. ఆమె దేవుని ప్రజల సమాజాన్ని పిలిచి చెప్పిందా, లేక చిన్న ఏకాంతమైన గుంపులతో మాట్లాడిందా? ఆమె పురుషులకు ప్రవచించిందా లేక స్త్రీలకు మాత్రమేనా? తన ప్రవచనాలు యితరులచే చదువబడునట్టు వ్రాసిందా, లేక తన ప్రవచనాలను ఆమె గుంపులకు లేక వ్యక్తులకు మాట్లాడిందా? ఆమె భక్తి సంబంధమైన సంగతులనా లేక పౌర కార్యములను ప్రవచించిందా? మనకు తెలియదు. ఈ హేతువుచేత, న్యాయాధిపతి ప్రవక్త్రి అనే దెబొరా మీద స్త్రీ యొక్క పాత్రను కట్టడంలో మనం బహు జాగ్రత్త వహించాలి. చట్ట నిర్బంధం చేసి దేవుడు ఆమెను న్యాయాధిపతిగా ఉండనిచ్చి ఉండవచ్చు –

ఇశ్రాయేలుకు రాజులను ఉండనిచ్చినట్టే. ప్రవక్త్రిగా ఆమె ఎన్నడూ బహిరంగ సభలోగాని, దేవుని ప్రజల భక్తికి సంబంధించిన సమాజ కూటంలో గాని మాట్లాడియుండక పోవచ్చు.

రాహాబు, సమ్సోను తల్లి, నయోమి, రూతు, హన్నావంటి యితర గొప్ప స్త్రీలు ఈ కాలంలో జీవించినవారే. దెబొరాను మినహాయించి, ఈ స్త్రీలలో మరెవ్వరు నాయకత్వ స్థానం వహించలేదు సరిగదా, యెహోషువ చేసినట్టు వారు తమ కుటుంబాలతో మాట్లాడినట్టు కూడ లేఖనాలు దాఖలు చేయలేదు (యెహోషువ 24:15). ఇశ్రాయేలులో బహుగా దిగజారిన కాలాల్లో, యాజకులుగానుండ పురుషులకు యోగ్యతలేనివారు మత సంబంధమైన నాయకత్వపు పాత్రలు వహించినప్పుడు సహితం, ఆలాటి పాత్రలకు స్త్రీలు పూనుకున్నట్టు రికార్డు లేదు.

**రాజుల దినాలలో**

ఇశ్రాయేలులో రాజులుగా దేవుడు పురుషులను మాత్రమే నియమించాడన్న వాస్తవం యొక్క ప్రాముఖ్యతను మనం సంపూర్ణంగా గ్రహించలేకపోవచ్చు. ఇశ్రాయేలులో దావీదు క్రింద సమస్త సైన్య, మత, పౌర సంబంధమైన కార్యములలో సేవ చేసినవారందరు పురుషులే (1 దినవృత్తాంతములు 23-27). దీన్ని సంపూర్ణంగా మనం నాగరికతకు ఆరోపించవచ్చు, కొన్ని సందర్భాలలో మాత్రం దేవుడు ఏరి తీసికొన్నాడు. ఆయన సంకల్పాన్ని అనుసరించియుండినట్టయితే, దేవుడు స్త్రీలను నాయకత్వపు పాత్రలకు నియమించియుండేవాడే లేక అలా చేయడానికి ప్రవక్తయైన దావీదుకు ఆదేశాలిచ్చేవాడే. ఏలికలందరికంటెను దేవుడు జ్ఞానవంతునిగా చేసిన సొలొమోను సహితము, తన ప్రభుత్వములో నాయకులుగా కేవలం పురుషులను మాత్రమే ఉపయోగించుకున్నాడు (1 రాజులు 4:1-19).

ప్రభుత్వంలో నాయకత్వం తీసికొన్న దుష్ట స్త్రీలను గూర్చి కూడ మనం చదువుతాం. నాబోతు యొక్క ద్రాక్షా తోటను రాజు పొందగలుగునట్లు, నాబోతు మరణ ఏర్పాటుకు రాజైన అహాబు రాజ ముద్రను యెజెబెలు వాడుకుంది (1 రాజులు 21:7-10). తన కుమారుడైన అమజ్యా మరణానంతరం అతల్యా ప్రభుత్వాన్ని చేపట్టి రాజ్యానికి వారసులు కాగల రాజ వంశీయులనందరిని చంపించింది (2 రాజులు 11:1-3).

## ముగింపు

పాత నిబంధనలో అనేక మంది స్త్రీలు వివేకాన్ని, జ్ఞానాన్ని, సద్గుణాన్ని, ధైర్యాన్ని ప్రదర్శించారు - కొన్ని సందర్భాలలో పురుషులకంటే స్త్రీలు నేర్పుగలవారై ఉంటారు. సామర్థ్యంలో పురుషులకు వారేమాత్రం తీసిపోయినవారు కారు. పౌర ప్రభుత్వం, మత సంబంధమైన సమాజపు నాయకత్వం వారికి యివ్వకపోగా, జ్ఞానయుక్తమైన కార్యములవలనను, వినయమైన సేవవలనను వారు గొప్ప స్థితికి ఎదిగారు.

# మోషే ధర్మశాస్త్రంలో స్త్రీలకు సంబంధించిన ఏర్పాటు

రెండు గుంపులుగా పురుషులను లెక్కించమని దేవుడు మోషేకు చెప్పాడు: సైన్యంలో సేవ చేసేవారు (సంఖ్యాకాండము 1:1-3), మరియు మత సంబంధమైన విషయాలలో సేవ చేసేవారు (సంఖ్యాకాండము 1:20-50; 3:5-10, 14, 15). సైనిక సేవలలో గాని లేక యాజకత్వంలో గాని స్త్రీలు నియమింపబడలేదు. పురుషులలో జ్యేష్ఠులను తనవారిగా లెక్కించుమని దేవుడు మోషేకు సెలవిచ్చాడు గాని, స్త్రీ పౌరులను కాదు (సంఖ్యాకాండము 3:40, 45; నిర్గమకాండము 13:12; 22:29).

సంవత్సరానికి ముమ్మారు ఇశ్రాయేలులో ప్రతి మగవాడు దేవుని యెదుట ప్రత్యక్షం కావాలి (నిర్గమకాండము 23:17). యాజక గోత్రంలో మగవారు అర్పణలను తినే అనుమతి పొందారు (లేవీయకాండము 6:18, 29; 7:6).

ఒక స్త్రీ మగ శిశువును కనినప్పటికంటె ఆడబిడ్డను కనినప్పుడు పవిత్రతకు ఎక్కువ కాలం అవసరమైయుంది (లేవీయకాండము 12:1-8). యుద్ధ ఖైదీలుగా పట్టబడినప్పుడు, కన్యకులైన స్త్రీలు తప్ప ప్రతి పురుషుడును, ప్రతి స్త్రీయు చంపబడవలెను (సంఖ్యాకాండము 31:17, 18).

కుటుంబ స్వాస్థ్యాన్ని కుమారులు పొందుతారు, జ్యేష్ఠులు రెండంతలు భాగం పొందుతారు (ద్వితీయోపదేశకాండము 21:16, 17). కుటుంబపు పేరు, స్వాస్థ్యము పురుషుల ద్వారా నిలుపబడవలెను. భర్త చనిపోయినట్టయితే, చనిపోయినవాని పేరు ఇశ్రాయేలులో నిలిచియుండునట్లు అతని భార్య అతని సహోదరుని ద్వారా సంతానాన్ని కలిగించుకోవాలి (ద్వితీయోపదేశకాండము 25:5-10). పిల్లలు లేకుండ చనిపోయిన భార్యకొరకు భర్త గృహాన్ని కట్టనక్కరలేదు. పురుషులకు అనేకులైన భార్యలున్నట్టు చెప్పబడింది గాని ఒకనికంటె ఎక్కువమంది భర్తలున్నట్టు స్త్రీ రిపోర్టు చేయబడలేదు.

స్త్రీ పురుష వేషంగాని, పురుషుడు స్త్రీ వేషం గాని ఎందుకు వేసికొనకూడదో మనం తెలిసికోలేకపోవచ్చు "అది ఏవగింపు కలిగిస్తుంది" (ద్వితీయోపదేశకాండము 22:5). దేవుడు వారిని వ్యత్యాసంగా సృష్టించి, ప్రత్యేకమైన తమ తమ పాత్రలను వహించాలని కోరి, వేరొక లింగము యొక్క పాత్రను వహించుటను రద్దుపరిచాడు. క్రొత్త నిబంధనలో ఆడంగితనాన్ని ప్రదర్శించే పురుషులు ఖండించబడ్డారంటే (1 కొరింథీయులకు 6:9), పురుషులు స్త్రీల్లా కన్పించినా, స్త్రీలు పురుషుల్లా కన్పించినా దేవుడు అసహ్యించుకుంటాడు. స్త్రీ పురుషుల వెంట్రుకల పొడవులో వ్యత్యాసం ఉండాలి. పొడవైన వెంట్రుకలతో మహిమపరచబడేలా దేవుడు స్త్రీని సృజించాడు, కాని పొడవైన వెంట్రుకలు పురుషునికి అవమానంగా ఎంచబడుతుంది (1 కొరింథీయులకు 11:14, 15). స్త్రీ, పురుషులకు దేవుడు ఉద్దేశించిన పాత్రలలో వారు తమ్మును తాము ప్రదర్శించుకోవాలి.

ధర్మశాస్త్రం ప్రకారం, ఇరువది ఏండ్లు మొదలుకొని అరువది ఏండ్ల వయస్సువరకు మ్రొక్కుబడి చేసికొన్న మగవానికి ఏబది తులముల వెండి, అదే వయస్సులోని స్త్రీకి ముప్పది తులముల వెండి నియమించబడింది (లేవీయకాండము 27:1-7).[1] పేదలైనవారు యాజకుని నియమం చొప్పున చెల్లించవలసియుంది (లేవీయకాండము 27:8). వ్యక్తి యొక్క విలువ మీద గాక చెల్లించగల వ్యక్తి యొక్క సామర్థ్యం మీద విలువ నియమించబడింది. సంపాదించగలవారుగా పురుషులు ఆర్థికంగా స్త్రీలకంటె ఎక్కువ సామర్థ్యం గలవారైయుంటారు.

పురుషులు తమ మ్రొక్కుబడులకు బద్ధులైయుంటారు. భర్తగాని తండ్రిగాని ఆటంకపరచితే భార్యగాని, కుమార్తెగాని తాను చేసికొన్న మ్రొక్కుబడికి బద్ధురాలు కాదు. కుటుంబంలో స్త్రీ మ్రొక్కుబడులను స్థిరపరచడానికి గాని, రద్దు చేయడానికి గాని పురుషులు హక్కు కలిగియుంటారు (సంఖ్యాకాండము 30:1-15). చేసికొన్న మ్రొక్కుబడుల విషయంలో అలా చేయడానికి స్త్రీలకు ఏర్పాటు లేదు. మరల, కుటుంబంలో పురుష నాయకత్వాన్ని యిది సూచిస్తుంది.

సూచన

[1] 5నుండి 20 ఏండ్లవరకు పురుషులకు ఇరవై తులాలు, స్త్రీలకు పది తులాలు; ఒక నెలనుండి 25 సంవత్సరాలవరకు, ఆడకు 3, మగకు 5 తులాలు; అరవై దాటితే, 15 మగకు, 10 ఆడకు.

# బైబిల్లో ప్రవక్త్రినిలు

బైబిలు అయిదుగురు స్త్రీ ప్రవక్త్రినిలను పేర్కొంటుంది: వీరిలో యిద్దరు నిజ ప్రవక్త్రినిలు, హుల్దా (2 రాజులు 22:14; 2 దినవృత్తాంతములు 34:22), మరియు అన్నా (లూకా 2:36), యిద్దరు అసత్య ప్రవక్త్రినిలు నోవద్యా (నెహెమ్యా 6:14), మరియు అపొకలిప్టిక్ యెజెబెలు (ప్రకటన 2:20). ప్రవక్త్రిని అని పిలువబడిన యెషయా భార్య పేరు యివ్వబడలేదు (యెషయా 8:3), సంఘారంభ కాలంలో ప్రవచించిన ఫిలిప్పు కుమార్తెల పేర్లు కూడ యివ్వబడలేదు (అపొస్తలుల కార్యములు 21:9).

రాజు యొక్క ప్రతినిధులతో హుల్దా ఒంటరితనపు సంప్రదింపులు జరిగించింది (2 రాజులు 22:14-20; 2 దినవృత్తాంతములు 34:22-28). ఆమె ఆత్మ సంబంధమైన విషయాల్లో నాయకత్వం వహించినట్టు గాని, దేవుని ప్రజల సమాజాన్ని పిలిచి చెప్పింది గాని కాదు.

అన్నా ఎడతెగకుండ దేవాలయంలో ఉంది. ఆమె బాలుడైన యేసును చూచిన తరువాత, “యెరూషలేములో విమోచనకొరకు కనిపెట్టుచున్నవారందరితో ఆయనను

గూర్చి మాటలాడుచుండెను” (లూకా 2:38బి). ఆమె దేవాలయంలో ఉన్నప్పుడు ఆమె ప్రవచనాలు ఎంత దీర్ఘంగా ప్రవచించిన విషయంగాని, లేదా వ్యక్తులకు లేక పెద్ద జనుల కూడికకు ఆమె ప్రవచిస్తుందో మనకు తెలియదు. స్త్రీలు, స్త్రీల ప్రాంగణానికి వెళ్లవచ్చు, కాని దేవాలయంలో యింకా ముందుకు వెళ్లకూడదు – వైదిక నియమాన్నిబట్టి శుద్ధులైన ఇశ్రాయేలు పురుషులు మాత్రమే వెళ్లగల చోటికి వీరు వెళ్లకూడదు. క్రమముగా అన్నా ప్రవచిస్తుందని మనం ఊహించవచ్చు, కాని త్రోవను వెళ్లుతున్నవారికి మెస్సీయా జన్మను గూర్చి ఆమె చేసిన ప్రవచనపు ప్రతిపాదనలను మించి మనం యింకా దేనిని రుజువు చేయలేం. దేవాలయపు సేవల్లో భాగంగా పద్ధతి ప్రకారమైన సమాజ కూడికలకు ఆమె ప్రవచించిందనడానికి తీర్మానంతో కూడిన రుజువు ఏమీ లేదు.

యెషయా భార్య ఏమి చేసిందో గ్రహించడానికి సరిపోయిన సమాచారం ఏమీ లేదు. ఆమె కేవలం ప్రవక్త యొక్క భార్య అయ్యున్నందుననే ప్రవక్త్రిని అని పిలువబడి కూడ ఉండవచ్చు లేదా ఆమె ప్రవచించి ఉండవచ్చు. ఒకవేళ ఆమె ప్రవచించియుంటే, ఏమి, ఎక్కడ, ఎప్పుడు లేక ఎవరికి అనేది మనకు తెలియదు. కన్యకలైన ఫిలిప్పు కుమార్తెల విషయంలో కూడ అదే సత్యం.

స్త్రీ ప్రవక్త్రినియులైన హుల్దా (2 రాజులు 22:14–22), మిర్యాములచే (నిర్గమ కాండము 15:20, 21) పలుకబడిన ప్రవచనపు మాటలు మాత్రమే బైబిల్లో దాఖలు చేయబడ్డాయి. ఈ ప్రవచనాలు స్త్రీ పురుషులు కూడిన బహిరంగపు సమాజ కూడికలకు యివ్వబడలేదు. ప్రవక్త్రిని ఒక ప్రవచనమును వ్రాసినట్టు లేదు. అటు పాత నిబంధనే గాని, యిటు క్రొత్త నిబంధనే గాని క్రమబద్ధమైన దేవుని ప్రజల మత (భక్తి) కూడికలో స్త్రీ ప్రసంగించినట్టు వివాదము లేని బైబిలు ప్రతిపాదన ఏదియు లేదు. దేవుని ప్రజల సమాజ కూడికలలో మాట్లాడడానికిని, పరిశుద్ధ లేఖనాలు దాఖలు చేయడానికిని దేవుడు పురుషులను వినియోగించుకున్నాడు.